జగనన్న ఆరోగ్య సురక్ష.. దేశానికే ఆదర్శం

కమలాపురం : పేద ప్రజలకు ఇంటి వద్దే కార్పోరేట్ స్పెషలిస్ట్ వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం దేశానికే ఆదర్శంగా నిలిచిందని ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని కోగటం గ్రామంలో ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష శిబిరాన్ని ఆయన పరిశీలించారు. రోగులతో మాట్లాడారు. జగనన్న మీ కోసమే మీ గ్రామానికే స్పెషలిస్ట్ వైద్యులను పంపించారని, వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ల వద్దకు వెళ్లి రోగులను బాగా పరీక్షించి మంచి వైద్య సేవలు అందించాలని సూచించారు. రోగులకు మెడికల్ కిట్లు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యమే పరమావధిగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా 15వేలకు పైగా శిబిరాలు ఏర్పాటు చేసి ప్రతి ఒక్కరికి రూ.1200 విలువ జేసే వైద్య పరీక్షలు నిర్వహించి 170 రకాల మందులను పంపిణీ చేస్తున్నారన్నారు. అనంతరం కోగటం ముస్లిం కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు కరుణ్‌రెడ్డి, ఉత్తమారెడ్డి, రాజుపాళెం సుబ్బారెడ్డి, ఎస్సీ పుల్లారెడ్డి, చెన్నకేశవరెడ్డి, మారుజోళ్ల శ్రీనివాసరెడ్డి, ఇర్ఫాన్, ఆర్‌వీఎస్‌ఆర్, లక్ష్మీనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పులివెందులలో..

పులివెందుల టౌన్ : అందరికి ఆరోగ్యం కల్పించాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని చేపట్టిందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. స్థానిక గుంతబజారు సచివాలయం పరిధిలోని భాకరాపురం, హెల్త్‌సెంటర్, చిన్నరంగాపురం పరిధిలోని నగరిగుట్ట హెల్త్ సెంటర్‌లలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా పేదలకు ఎటువంటి ఖర్చు లేకుండా వైద్య నిపుణులచే వైద్య సేవలు అందిస్తుందన్నారు. ఇందులో బీపీ, షుగర్, డెంగ్యూ, మలేరియా, తదితర దీర్ఘకాలిక జబ్బులకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి ఉచితంగా మందులు అందిస్తారన్నారు. వైద్యశిబిరాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకుని ఆరోగ్యంగా ఉండాలన్నారు. అంగన్‌వాడీ వర్కర్లు ఏర్పాటు చేసిన వైఎస్సార్ సంపూర్ణ పోషణ కార్యక్రమంలో పౌష్టికాహారాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజుల్లా, కమిషనర్ నరసింహారెడ్డి, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, కౌన్సిలర్లు పార్నపల్లి కిశోర్, మహేశ్వరరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, లక్ష్మిప్రసన్న, లక్ష్మిదేవి, మల్లికార్జునరెడ్డి, స్థానిక నాయకులు, సచివాలయ సిబ్బంది, వైద్యులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



కమలాపురం : కోగటంలో రోగులకు మెడికల్ కిట్లను అందిస్తున్న ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి

వీరపునాయునిపల్లెలో

వీరపునాయునిపల్లె : మండలంలోని అనిమెల గ్రామంలో మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి మంచి స్పందన లభించింది. ఈ శిబిరాన్ని సురక్ష ప్రోగ్రామ్ అధికారి రమణ పరిశీలించి మాట్లాడారు. మండల వైద్యాధికారి మహ్మద్ తాహ మాట్లాడుతూ 406 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా అందించామన్నారు. కార్యక్రమంలో సర్పంచు నరేష్‌కుమార్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు రాఘవయాదవ్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

లింగాలలో..

లింగాల : మండలంలోని మురారిచింతల సచివాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష సదస్సుకు విశేష స్పందన లభించింది. ఎంపీపీ రమాదేవి, ఎంపీడీఓ సురేంద్రనాథ్ మాట్లాడుతూ ఈ శిబిరంలో 478 మంది వైద్య సేవలు పొంది ఉచితంగా మందులను అందుకున్నారన్నారు. కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ మల్లికార్జున, తహసీల్దార్ లక్ష్మినారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు సూర్యనారాయణరెడ్డి, బాబాహుస్సేన్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, డిజిటల్ అసిస్టెంట్లు, ఏఎన్‌ఎంలు, ఆశావర్కర్లు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని టీటీడీ బోర్డు మెంబర్ మాసీమబాబు, సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజనేయులురెడ్డిలు తెలిపారు. గుర్రంపాడు గ్రామపంచాయతీలోని ఓబులంపల్లె సర్పంచ్ చల్లా ప్రమీల ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. వైద్య సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. 32 మందికి కంటి అద్దాలు పంపిణీ చేశారు. అనంతరం స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన పౌష్టికాహారస్టాళ్లను ఆయన పరిశీలించి అభినందించారు. ఐసీడీఎస్ ఆధ్వర్యంలో గర్భిణులకు సీమంతం నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికా సీహెచ్ వెంకటసుబ్బయ్య, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, కడప కార్పొరేటర్ బాలస్వామి రెడ్డి, మండల ఉపాధ్యక్షుడు ఆర్‌యస్‌ఆర్, చల్లా వెంకటసుబ్బారెడ్డి, చల్లా అన్వేష్‌రెడ్డి, చల్ల శివారెడ్డి, చంద్రఓబులరెడ్డి, కమలాకర్‌రెడ్డి, ఎంపీటీసీలు, డాక్టర్ బి.చెన్నారెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

వేములలో..

వేముల : మండలంలోని మబ్బుచింతలపల్లెలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి మబ్బుచింతలపల్లె, కె.కొట్టాల, తుమ్మలపల్లె గ్రామాల ప్రజలు శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న ఆరోగ్య సురక్ష పథకానికి శ్రీకారం చుట్టిందని ఎంపీడీఓ విజయరాఘవరెడ్డి, తహసీల్దార్ వెంకటసుబ్బయ్యలు తెలిపారు. అనంతరం వారు వైఎస్సార్ సంపూర్ణ పోషణ స్టాల్స్‌ను తిలకించారు. గర్భిణులకు, బాలింతలకు సంపూర్ణ పోషణపై అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రంగనాయకులు, వైఎస్సార్‌సీపీ నాయకులు శివశంకర్‌రెడ్డి, వెంకటరమణ, పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : పట్టణంలోని 3వ సచివాలయం పరిధిలో ఎంపీడీఓ మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల అధ్యక్షురాలు లక్ష్మిగాయత్రి పరిశీలించి మాట్లాడారు. దేశంలో ఎక్కడాలేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని అమలు చేసి ప్రజల ఆరోగ్యానికి భరోసా కల్పిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు మణిగోపాల్‌రెడ్డి, కటిక చంద్రశేఖర్, హబిబుల్లా, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు నాగేశ్వరి, స్వర్ణలత, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : మండల కేంద్రంలో సోమవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి పరిశీలించి మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరికి నాణ్యమైన వైద్యం అందాలన్న లక్ష్యంతో ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఇద్దరు వైద్యులను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. ఈ శిబిరంలో సుమారు 500 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ, ఎంపీటీసీ జాఫర్, సర్పంచ్ రామ్మోహన్, వైఎస్సార్‌సీపీ నాయకులు మల్లికార్జునరెడ్డి, తహసీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీఓ కృష్ణమూర్తి, జగనన్న గృహసారథులు, కన్వీనర్లు, తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ప్రజల ఆరోగ్యానికి శ్రీరామ రక్ష అనిజిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి, మండల స్పెషలాఫీసర్ అంబవరం ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుమ్మలూరు గ్రామంలో సోమవారం ఆయన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రజల చెంతకే వైద్యసిబ్బంది వచ్చి వైద్య సేవలు అందిచడ మే లక్ష్యంగా కార్యక్రమం నిర్వహిస్తున్నారన్నారు. తహసీల్దార్ ఉదయభాస్కర్‌రాజు, ఎంపీడీవో జగన్‌మోహన్‌రెడ్డి, సర్పంచ్‌లు శ్రీనివాసులు, నాగమల్లేశ్, ఎంపీటీసీ ఈశ్వరయ్య, రవీంద్రారెడ్డి, సుబ్బారెడ్డి, దర్బార్ పాల్గొన్నారు.



పులివెందులలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్న వైఎస్ మనోహర్‌రెడ్డి, తదితరులు



చెన్నూరులో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న సీకేదిన్నె జెడ్పీటీసీ నరేన్ రామాంజులురెడ్డి



వేములలో చిత్సకోసం జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రానికి వచ్చిన గ్రామస్తులు

బాల్యవివాహాలపై అవగాహన ర్యాలీలు

పులివెందుల రూరల్ : మండల పరిధిలోని తుమ్మలపల్లెలో సోమవారం బాల్యవివాహాలపై సర్పంచ్ అనూష ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ మాబున్ని, అంగన్వాడీ టీచర్లు, మహిళా పోలీసులు, ఆశావర్కర్లతో కలిసి గ్రామంలోని పురవీధులలో బాల్యవివాహాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. అలాగే పట్టణంలో ఉన్న నగరిగుట్ట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో మహిళా పోలీసుల ఆధ్వర్యంలో బాల్యవివాహాల మీద అవగాహన కల్పించి వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రతిజ్ఞ చేయించారు. మండల పరిధిలోని అచ్చవెల్లి గ్రామంలో బాల్య వివాహాలపై మహిళలకు పంచాయతీ సెక్రటరీ ప్రసన్న ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, మహిళా పోలీసులు, తదితరులు పాల్గొన్నారు.

కమలాపురంలో..

కమలాపురం : బాల్య వివాహాలు చట్ట విరుద్ధం అని వెలుగు ఏపీఎం అపర్ణదేవి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు షంషాద్, సుబ్బమ్మ, హెడ్ కానిస్టేబుల్ భవాని తెలిపారు. సోమవారం స్థానిక వెలుగు కార్యాలయంలో వెలుగు, ఐసీడీఎస్ సిబ్బందికి బాల్య వివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. బాల్య వివాహాలు చట్ట విరుద్ధం, బాల్య వివాహం వద్దు.. చదువే ముద్దు.. అని మండల సమాఖ్య ఆధ్వర్యంలో చేపట్టిన ర్యాలీలో నినదించారు. అనీమియా, బాల్య వివాహాలు, విద్య అనే అంశాలపై చిన్న సంఘాలు గ్రామ సమాఖ్య, మండల సమాఖ్యలో అజెండాగా పెట్టి చర్చించాలన్నారు. అంతకు ముందు కార్యాలయంలో ఏర్పాటు చేసిన లైవ్ సమావేశంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో వెలుగు, ఐసీడీఎస్, ఎడ్యుకేషన్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



తుమ్మలపల్లెలో ర్యాలీ నిర్వహిస్తున్న సూపర్‌వైజర్, గ్రామస్తులు

ముద్దనూరులో..

ముద్దనూరు : బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని, వివాహాలు ప్రోత్సహించే తల్లితండ్రులపై కూడా చట్టపరమైన చర్యలు వుంటాయని ఐసీడీఎస్, వెలుగు సిబ్బంది తెలిపారు. సోమవారం బాల్యవివాహాల రహిత భారతదేశంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాల్య వివాహాలను అరికట్టడానికి సమాజంలో అవగాహన పెంచాలని సూచించారు. కార్యక్రమంలో వెలుగు ఏపీఎం ఇబ్రహీం, ఐసీడీఎస్ సిబ్బంది, మహిళా సమాఖ్య సభ్యులు పాల్గొన్నారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగపిల్లలకు 21 సంవత్సరాలు ఉంటేనే వివాహాలు జరిపించాలని నిబంధనలకు విరుద్ధంగా బాల్యవివాహాలు జరిపిస్తే ఇరువురి తల్లిదండ్రులకు, పురోహితులకు, కల్యాణమండపం ఇచ్చిన వారిపై కేసు నమోదు చేస్తామని మండల స్పెషల్ ఆఫీసర్ నాగలింగాచారి హెచ్చరించారు. సోమవారం ఆయన బాల్యవివాహాలపై అవగాహన సదస్సును నిర్వహించి మాట్లాడారు. బాల్య వివాహాలు జరిపితే అంగవైకల్యం ఉన్న పిల్లలు పుడతారన్నారు. అనంతరం బాల్య వివాహాలను నిరోధిస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్‌బాషా, ఎంపీడీఓ కృష్ణమూర్తి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వసంతకుమారి, అంగన్వాడీ టీచర్లు, మహిళా పోలీసులు, వలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛభారత్ కార్మికుల ఆందోళన

కడప కోటిరెడ్డిసర్కిల్ : జిల్లా వ్యాప్తంగా వివిధ పంచాయతీలలో పని చేస్తున్న తమ పెండింగ్ వేతనాలు తక్షణం విడుదల చేయాలని స్వచ్ఛభారత్ కార్మికులు కడప కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సోమవారం రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో ఇక్కడ చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగసుబ్బారెడ్డి మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో స్వచ్ఛభారత్ మిషన్‌లో పని చేస్తున్న జగనన్న క్లాప్ మిత్రలకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జీవో నంబర్ 680 ప్రకారం కనీస వేతనం రూ.10,000 ఇచ్చి కార్మికుల భద్రత కల్పించే పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని కోరారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ గణేష్‌కు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు కేసీ బాదుల్లా, జిల్లా కార్యదర్శి హనుమంతు, జిల్లా కార్యదర్శి లింగన్న, స్వచ్ఛభారత్ కార్మికుల యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి ఆంజనేయులు, అశోక్, ఉపాధ్యక్షులు ఇమ్మానియేల్, ఆనందయ్య, నాయకులు సుధాకర, ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

లక్ష్యం నిర్దేశించుకుని సాకారం చేసుకోవాలి

కడప స్పోర్ట్స్ : యువత జీవితానికి సంబంధించి లక్ష్యం నిర్దేశించుకుని సాకారం చేసుకోవాలని రాజంపేట కోర్టు ప్రత్యేక జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ పి.శంకర్ పేర్కొన్నారు. సోమవారం కడప నగరంలోని ఎస్.వి. ఇంజినీరింగ్ కళాశాలలో స్టెప్ ఆధ్వర్యంలో 'వ్యక్తిత్వ వికాసం–కెరీర్ గైడెన్స్' అనే అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, సమయపాలన పాటించడం ద్వారా లక్ష్యం సాధిస్తారని సూచించారు. కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

న్యాయం చేయాలని ఆర్డీవోకు వినతి

జమ్మలమడుగు : రెండు సంవత్సరాల క్రితం ఇంటింటికి సరుకుల పంపిణీ చేసే రేషన్ బండిని ప్రభుత్వం నాకు అప్పగించిందని అనారోగ్యం కారణంగా ఈ ఏడాది అగస్టు 28న ఆ వాహనాన్ని పెద్దముడియం రెవెన్యూ అధికారులకు అప్పగించాను. మొదట్లో బడి కోసం నేను చెల్లించిన రూ.70వేలు డౌన్ పెమెంట్, రూ.18వేలు ఇన్సూరెన్సు డబ్బులు, నెలకు రూ.3000 వంతున 20 నెలల కాలానికి చెల్లించిన నెల వారు కంతులు వెరసి రూ.లక్షా 50వేలు నాకు ఇప్పించాలంటూ పెద్దముడియం మండలం ఎస్.కొట్టాలపల్లి గ్రామానికి చెందిన సింహం రాజేష్ స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. సోమవారం బాధితుడు ఆర్డీఓ జి.శ్రీనివాసులును కలిసి తమ బాధను చెప్పుకున్నాడు. ఈ ఏడాది ఆగస్టు 28వ తేదీన పెద్దముడియం ఎస్ఐ రామకృష్ణ ద్వారా తన పేరుపై ఉన్నరేషన్ బండిని పెద్దముడియం మండల తహసీల్దార్ జోయతి రత్నకుమారికి అప్పజెప్పానని ఇంత వరకు తనకు రావలసిన డబ్బులు సదరు అధికారిణి ఇవ్వలేదన్నారు. తన స్థానంలో నెమళ్లదిన్నె గ్రామానికి చెందిన వ్యక్తిని నియమించారని తనకు మాత్రం ఇంత వరకు డబ్బులు అందలేదంటూ ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ వీలైనంత త్వరగా న్యాయం జరిగేవిధంగా చర్యలు తీసుకుంటామని ఆర్డీఓ బాధితునికి హామీ ఇచ్చారు.

ఏపీఎస్‌పీడీసీఎల్ ఈఈగా శ్రీనివాసులు



పులివెందుల రూరల్ : పులివెందుల డివిజన్ పరిధిలోని ఏపీఎస్‌పీడీసీఎల్ ద్వారా రైతులకు, వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్‌ను అందిస్తామని నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఈఈ శ్రీనివాసులు తెలిపారు. పులివెందుల ఈఈగా పనిచేస్తున్న హరిసేవ్యా నాయక్ కడపకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నెల్లూరులో పనిచేస్తున్న శ్రీనివాసులు పులివెందుల ఈఈగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకు కూడా 9 గంటలు విద్యుత్ సరఫరా చేస్తామన్నారు. పులివెందుల డివిజన్ పరిధిలో మొండి బకాయిలను సరైన సమయంలో వసూల్ చేస్తామన్నారు. రైతులు, వినియోగదారులు విద్యుత్‌కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురావాలన్నారు.

మళ్లీ వైఎస్ జగన్‌ను సీఎంగా గెలిపించుకుందాం

ఎర్రగుంట్ల : ఆంధ్రప్రదేశ్‌కు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎంగా చేసుకునేందుకు వైఎస్సార్‌సీపీ నేతలు కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు పనిచేయాలని మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి, జిల్లా జేఏసీ కో–ఆర్డినేటర్, నియోజకవర్గ పరిశీలకులు కల్లూరు నాగేంద్రరెడ్డిలు తెలిపారు. సోమవారం పట్టణంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ అధ్యక్షతన సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ఎంపీటీసీ, సర్పంచ్‌లు ప్రజా ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ దృఢ సంకల్పంతో పనిచేసి మళ్లీ వైఎస్సార్ జెండాను ఎగుర వేయాలన్నారు. నియోజవర్గంలో మన ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. మాజీ సీఎం చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలు, మోసపూరిత మాటలతో ప్రజలను మభ్యపెడుతున్నారన్నారు. పవన్ కళ్యాన్‌కు మతి భ్రమించిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ 175కు 175 సీట్లు సాధిస్తుందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యులు తమ్మిశెట్టి బాలయ్య పట్టణ జేఏసీ కన్వీనర్, కో–ఆప్షన సభ్యులు డీ.సూర్యనారాయణరెడ్డి, జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ కరీముల్లా, వ్యవసాయ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, సచివాయల కన్వీనర్లు, గృహసారదులు, పార్టీ నేతలు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి

ప్రత్యేక పూజలు

కమలాపురం : మండల పరిధిలోని టి.చదిపిరాళ్లలో వెలసిన అగస్త్యేశ్వరస్వామి దేవస్థానంలో ఏపీఐఐసీ స్టేట్ డైరెక్టర్ తాడిగొట్ల రజనీకాంత్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సోమవారం ఆయన ఆలయానికి చేరుకుని స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగనన్న ప్రతిపక్ష నేతగా చేసిన ప్రజా సంకల్ప పాదయాత్రలో తాను పూర్తిగా 3648 కి..మీ. నడిచానన్నారు. జగనన్న 2024లో సీఎం కావాలని పూజలు చేశామన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

సింహాద్రిపురం : మండలంలోని ఎరువుల దుకాణాలను సోమవారం ముద్దనూరు ఏడీఏ వెంకటసుబ్బయ్య తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే ఎరువులు, మందులను రైతులకు విక్రయించాలన్నారు. అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం మండల కేంద్రం సచివాలయంలో వీఏఏ, వీహెచ్‌ఏలతో మండల వ్యాప్తంగా సబ్సిడీ శెనగ విత్తనాల పంపిణీపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిపొందిన రైతుల వివరాలు నమోదు చేసిన రికార్డులను పరిశీలించారు. ఏవో శివమోహన్‌రెడ్డి, ఆర్‌బీకే సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి అలంకారాలు

పులివెందుల టౌన్ : పట్టణంలోని ఆలయాలు శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలను పురష్కరించుకుని 2వరోజు సోమవారం ప్రత్యేక అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిశాలలో శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారు మీనాక్షిదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అంకాలమ్మ ఆలయంలో శ్రీమోహినీదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. శ్రీవేంకటరమణస్వామి ఆలయంలో స్వామివారు కూర్మావతారంలో దర్శనమిచ్చారు. ఆలయ అర్చకులు వరదాచార్యులు ప్రత్యేక పూజలు జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

వీరపునాయునిపల్లెలో ..

వీరపునాయునిపల్లె : దసరా ఉత్సవాల్లో భాగంగా మండలంలోని సంగమేశ్వరాలయంలో రాజరాజేశ్వరీదేవి, తలపనూరు గంగమ్మల్లి బాలత్రిపుర సుందరీదేవి, గడ్డవంవారిపల్లెలో అన్నపూర్ణాదేవిగా అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

కమలాపురంలో.

కమలాపురం : పట్టణంలో వెలసిన అమ్మవారిశాలలో రెండో సోమవారం బాలత్రిపుర సుందరిదేవి అలంకారంలో అమ్మవారు దర్శనమిచ్చారు. కామిశెట్టి జనార్దన్ శెట్టి కుటుంబ సభ్యులు అమ్మవారికి పట్టుచీరె సమర్పించారు. పెద్దచెప్పలిలో అమ్మవారు భవానీదేవి అలంకారంలో దర్శనమిచ్చారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల : కన్యకాపరమేశ్వరీదేవి, శ్రీ ఏరువాక గంగమ్మతల్లి, చౌడేశ్వరీదేవి ఆలయాల్లో భక్తులకు అమ్మవారు దర్శనిమించారు. కన్యకాపరమేశ్వరీదేవి అన్నపూర్ణదేవి అలంకరణలో దర్శనమించారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : అమ్మవారు శ్రీ పార్వతీ దేవి అలంకారములో దర్శనమిచ్చారు. స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి ఆలయంలో నవరాత్రి ఉత్సవాల్లో రెండవ రోజు శ్రీపార్వతీదేవి అలంకారములో వెలసిన అమ్మవారిని అధికసంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. ఉదయం ఆలయంలో ఆర్యవైశ్య మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం వాసవి కన్యకాపరమేశ్వరిదేవి గజలక్ష్మిదేవి అలంకారంలో దర్శనమిచ్చారని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర తెలిపారు.

సింహాద్రిపురంలో..

సింహాద్రిపురం : దసరా నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు పాత ఊర్లోని చౌడేశ్వరి దేవాలయంలో అమ్మవారు గాయత్రీదేవి అలంకరణలో భక్తులకు దర్శనం కల్పించారు. బొజ్జాయిపల్లెలోని చౌడేశ్వరీ, అంకాలమ్మతల్లి ఆలయంలో అమ్మవార్లకు ప్రత్యేక అలంకరణ చేసి పూజలు నిర్వహించారు.



పులివెందుల : మీనాక్షిదేవి అలంకారంలో అమ్మవారు



వీఎన్‌పల్లె : రాజరాజేశ్వరీదేవి అలంకారంలో..



కమలాపురం : బాలత్రిపుర సుందరి అలంకారంలో..



ఎర్రగుంట్ల : అన్నపూర్ణదేవి అలంకరణలో..



ముద్దనూరు : శ్రీపార్వతీదేవి అలంకారంలో ..

క్లుప్తంగా

నేత్రదానం

పులివెందుల రూరల్ : పట్టణంలోని భాకరాపురంలో నివాసముంటున్న నారాయణమ్మ సోమవారం మృతి చెందారు. భర్త ఎరికలరెడ్డి నేత్రదానానికి అంగీకరిస్తూ స్నేహితఅమృత హస్తం సేవాసమితి నేత్రసేకరణ కేంద్రం అధ్యక్షులు రాజుకు సమాచారం ఇవ్వడంతో వారు కార్నియాలను సేకరించి హైదరాబాదులోని డాక్టర్ అగర్వాల్ నేత్రనిధికి పంపించారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్రం పరిశీలన



సంబోధిని టీం వెరిఫికేషన్‌లో మహిళలు

లింగాల : మండల పరిధిలోని అక్కులుగారి పల్లె గ్రామ పంచాయతీలో కెఎఫ్‌డబ్ల్యూ సంబోధిని(జర్మనీ) టీం నవీన్ ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో రైతులను వెరిఫికేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని పరిశీలించడానికి కడప జిల్లా అడిషనల్ ప్రాజెక్టు మేనేజర్ వసంత కుమారి అక్కడ చేస్తున్న వెరిఫికేషన్‌ను తనిఖీ చేశారు. కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ భాస్కర్‌రెడ్డి, ఎస్ఎఫ్ఏ నరసింహారెడ్డి, నీలావతి, ఐసీఆర్‌పీ జగన్, శోభరాణి, వీఏఏ సరస్వతి, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు సామాజిక స్పృహ అలవరచుకోవాలి

వేంపల్లె : విద్యార్థుల్లో సామాజిక స్పృహ అలవరచుకుని సాటివారికి సహాయపడే విధంగా అభివృద్ధి చెందాలని ఆర్కేవ్యాలీ ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ కుసిరెడ్డి సంధ్యారాణి తెలిపారు. సోమవారం ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా జాతీయ సేవా సమితి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆహారాన్ని వృథా చేయరాదని, ఎంతో మంది ఆహారం కోసం అలమటిస్తున్నారని తెలిపారు. ఆహారం కోసం ఇబ్బందులు పడేవారికి చేతనైనంత సహాయం చేయడం అందరి బాధ్యతగా భావించాలని కోరారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ మధుసూదన్, విద్యా వలంటీర్లు పాల్గొన్నారు.

జాతీయ రహదారి వల్ల నష్టపోతున్నాము



గ్రామస్తులు ఎమ్మెల్యేతో కలిసి ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

జమ్మలమడుగు : జాతీయ రహదారి నిర్మాణం వల్ల తాము తీవ్రంగా నష్టపోతున్నామని తమకు న్యాయం చేయాలని కొండాపురం, ముద్దనూరు మండలం కమ్మవారిపల్లి గ్రామస్తులు సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డితో కలసి ఆర్డీఓ జి.శ్రీనివాసులుకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ జాతీయ రహదారి తమ ఇళ్ల మధ్యలో నుంచి పోవడం వల్ల సగం ఇళ్లు పూర్తిగా తొలగించుకోవలసి వస్తోందన్నారు. అరసెంటు స్థలంలో తాము ఎలా నివాసం ఉండాలంటూ ఆర్డీఓకు వివరించారు. పూర్తిగా ఇంటిని తీసుకుని తమకు పరిహారంతో పాటు మరో ప్రాంతంలో ఇంటి నిర్మాణం కోసం స్థలాలు కేటాయించాలని కోరారు.

యువతలో దేశభక్తి పెంపొందించాలి



నాభూమి నాదేశం కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్‌లు వరప్రసాద్, చిన్నప్ప, తదితరులు

పులివెందుల టౌన్ : స్థానిక వైఎస్‌వీఆర్‌ఎం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో నా భూమి నాదేశం కార్యక్రమాన్ని నెహ్రూ యువకేంద్రం జిల్లా అధికారి మణికంఠ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ డాక్టర్ వరప్రసాద్, మార్కెట్‌యార్డు చైర్మన్ చిన్నప్పలు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. యువత దేశభక్తి కలిగి విద్యార్థి దశ నుంచే దేశం కోసం శ్రమించేలా కృషి చేయాలన్నారు. నాభూమి నాదేశం లాంటి కార్యక్రమాల్లో దేశం కోసం పోరాడిన అమరులను స్మరించుకునే అవకాశం రావడం గొప్ప విషయమన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య, స్నేహిత అమృతహస్తం సేవా సమితి అధ్యక్షుడు రాజు, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్‌లు పట్టణంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. గ్రామాల్లో సేకరించిన మట్టిని దేశరాజధాని ఢిల్లీకి పంపుతున్నట్లు తెలిపారు. కార్యక్రజుమంలో నెహ్రూ యువకేంద్రం సభ్యులు, సేవాసమితి పట్టణ అధ్యక్షులు, సభ్యులు పాల్గొన్నారు.

విద్యుత్ కోతలు లేకుండా చేయాలి

కడప వైఎస్ఆర్ సర్కిల్ : వ్యవసాయానికి విద్యుత్ కోతలు లేకుండా చూడాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర పేర్కొన్నారు. సోమవారం నగరంలోని హోచిమన్ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.